మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- స్వీట్లు పంచి, కేక్‌లు కట్ చేసి సంబురాలు
- వివిధ రంగాల్లో రాణించిన మహిళలు, ఉద్యోగులకు ఘన సన్మానం

కృష్ణకాలనీ : వేడుకల్లో మాట్లాడుతున్న జడ్జి అఖిల

ములుగు రూరల్ : పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సన్మానం

భూపాలపల్లి రూరల్/ములుగురూరల్, మార్చి 8 : మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలని వక్తలు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి కేక్‌లు కట్ చేశారు. పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి పట్టణంలోని జిల్లా కోర్టులు, పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జిల్లా కోర్టులోని మహిళలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నారాయణబాబు ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి సెయింట్ ఫీటర్ హై స్కూల్‌లో పనిచేస్తున్న మహిళా టీచర్లను డైరెక్టర్ జోసెఫ్ -బినా మేడం సన్మానించారు. భూపాలపల్లి మండలంలోని గొర్లవేడు గ్రామంలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లను ఆశ వర్కర్లను, మహిళా సంఘాల సీఏలను గొర్లవీడు గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి కోటి సన్మానించారు. కార్యక్రమాల్లో కోర్టు సిబ్బంది, ఉపాధ్యాయులు, నరాల కవిత, మందల సరోజన, మందల లత పాల్గొన్నారు. ములుగు జీపీ కార్యాలయంలో పనిచేసున్న మహిళా ఉద్యోగులను గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర సత్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షురాలు అజ్మీరా ప్రమీల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యులు అనుష, నిహారిక హాజరై మహిళా ఉద్యోగులను సన్మానించారు. ప్రభుత్వ దవాఖానలో సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో మహిళా వైద్యులు, ఉద్యోగులు, సిబ్బందిని సన్మానించి వారి సేవలను కొనియాడారు. వేర్వేరుగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో రామకృష్ణ, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర బాధ్యురాలు ప్రభావిత, అనసూర్య, అన్నపూర్ణ, రమాదేవి, హెచ్‌ఎంలు బాయి, ఝాన్సీ, జిల్లా అధ్యక్షుడు వేం యాకూబ్‌రెడ్డి, ప్రధాన కార్యర్శి శ్రీరంగం, ముకుందరెడ్డి, రాజయ్య, శివప్రసాద కమలాకర్, తులసీరాం, లయూమ్, అంగోతు రాజు, స్వరూప సింగ్, మాతంగి మధు పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సకీ వన్‌స్టాప్ సెంటర్, చైల్డ్ లైన్ సెంటర్‌లో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి మహిళల హక్కులపై చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, సకీ సంటెర్ సీఏ లావణ్య, కౌన్సిలర్ కల్పన, లీగల్ కౌన్సిలర్ ప్రణయ్, ప్రసాద్, కేస్ వర్కర్ మౌనిక, పారా మెడికల్ స్టాఫ్ రాధ, చైల్డ్ లైన్ కౌన్సిలర్ రజిని, నాగమణి తదితరులు పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలను ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

భూపాలపల్లిలో..

కృష్ణ కాలనీ : సింగరేణి సంస్థ భూపాలపల్లి ఏరియా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు ఇల్లందు క్లబ్ భవనంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి అదనపు కోర్టు జూనియర్ సివిల్ న్యాయమూర్తి, అదనపు మొదటి తరగతి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ జీ అఖిల, డాక్టర్ ఎస్ పద్మజ, సేవా భూపాలపల్లి అధ్యక్షురాలు సునీతారాజేశ్వర్‌రెడ్డి, ఏరియా జీఎం ఏ రాజేశ్వర్‌రెడ్డి, ఏరియా సీఎంవోఏఐ అధ్యక్షుడు టీ వెంకటరామిరెడ్డి, గుర్తింపు సంఘం నాయకులు జీ శ్రీనివాస్, ప్రాతినిధ్య సంఘం నాయకురాలు శేషరత్నం, అధికార ప్రతినిధి కావూరి మారుతి, డీవైపీఎం క్రాంతికుమార్, కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ పీవో శ్రవణ్ కుమార్, సేవా సెక్రటరీ లక్ష్మి, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ్, సేవా మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీపీఐ పార్టీ 25వ వార్డు ఇన్‌చార్జి ఖ్యాతరాజు సతీశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడకలకు డాక్టర్ దివ్య, సింగరేణి పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ, అడ్వకేట్ ప్రియాంక, సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు చంద్రకళ, సునీత, సీపీఐ నాయకులు శ్రీకాంత్, జోసెఫ్, యాకూబ్‌పాషా, పల్లెల రజిత, సంధ్య, చందన, స్వప్న, పొన్నగంటి లావణ్య, గోల్ లావణ్య పాల్గొన్నారు. సీపీఎం పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యాలయంలో ఐద్వా, సీఐటీయూ, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఎన్‌పీఆర్‌డీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్ ప్రీతి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి చెన్నూరి రమేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ రాజయ్య, స్థానిక ప్రతినిధులు ఆతుకూరి శ్రీకాంత్, లక్ష్మి, ఆకుదారి రమేశ్, గడప శేఖర్, జ్ఞానేశ్వరి, కుమ్మరి రాజు, ఉషారాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్(కాళేశ్వరం) : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని కాళేశ్వరం,అన్నారం,అంబట్‌పల్లి ,బొమ్మాపూర్, సూరారం, బెగ్లూర్ గ్రామాల్లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో వీరభద్రయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, మాజీ ఎంపీపీ బన్సోడ రాణిబాయి, మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ, వైద్యాధికారి డాక్టర్ సుస్మీత, జీపీ కార్యదర్శులు సత్యనారాయణ, రమేశ్, కల్పన, దామోదర్‌రెడ్డి, అంజలిరెడ్డి, కుమార్, సృజన్, గాయత్రి, సతీశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళా శక్తిని చాటాలి : డీఎస్పీ రామ్మోహన్

కాటారం : మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రత్యేకతను చాటాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి డీఎస్పీ దంపతులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆదర్శ విద్యాసంస్థలో చదివి వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులను డీఎస్పీ సన్మానించారు. కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ అధినేత జనగామ కరుణాకర్ రావు, ప్రిన్సిపాల్ కృషిత పాల్గొన్నారు.

మల్హర్ : మండలంలోని మలారం ప్రత్యేక అధికారులు శ్రీజ, రాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశలు, మహిళలు పాల్గొన్నారు.

పలిమెలలో..

పలిమెల : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో అత్యుత్తమంగా పనిచేసిన పారిశుధ్య కార్మికులు, ఉపాధి హామీ మహిళా కార్మికులను సన్మానించారు. ఎంపీడీవో ఎం శ్రీనివాస్, ఎంపీ ఓ ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

టేకుమట్లలో..

టేకుమట్ల : మండలంలోని వెంకట్రావ్‌పల్లిలో నిర్వహించిన వేడుకల్లో ఎన్‌హెచ్‌ఆర్‌సీ రాష్ట్ర కో ఆర్డినేటర్ కోటగిరి సతీశ్, తహసీల్దార్ విజలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ మంజుల, యూత్ నాయకులు వేముల మనోహర్, కాసగాని రాజు, ఏ మహేందర్ పాల్గొన్నారు.

గణపురంలో..

గణపురం : మండలంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్, ఎంజీఎం హైస్కూల్, బస్వరాజుపల్లి గ్రామంలోని శ్రీ నేతాజీ హైస్కూల్, మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్, శ్రీ నారాయణ హైస్కూల్, ఎస్ఆర్‌వి పాఠశాల, గాంధీనగర్ గ్రామంలోని సీఎస్ఐ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళ టీచర్లను సన్మానించారు. కరస్పాండెంట్లు ఉడుత సాంబయ్యయాదవ్, గ్యాదంగి సతీశ్, పబ్బ శివశంకర్, అన్నాజాన్, కచ్చకాయల సతీశ్, శ్రీ నారాయణ హైస్కూ ల్ చైర్మన్ నగనబోయిన రవి, పాఠశాలల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, రమాదేవి, చిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్స్ కృష్ణ పాల్గొన్నారు.

రేగొండలో..

రేగొండ : మండల కేంద్రంలోని మహిళా ప్రాంగణం, పీహెచ్‌సీ, గ్రామాల్లో మహిళా సంఘాలు కేక్‌కట్ చేశారు. వైద్యురాలు హిమాబిందు, పీఎస్‌లో మహిళా సిబ్బందిని సన్మానించారు.

ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం : మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్స్ నాగలక్ష్మి, కృష్ణవేణిలను బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కమ్మరి చంద్రబాబు, ఖాజాపాషా, గండపెల్లి నర్సయ్య, జాడి భోజారావు, కాళ్ళ రామకృష్ణ, పండుగ అనీల్ పాల్గొన్నారు. కాగా, మూడో వార్డుకు చెందిన జొనగారి మహలక్ష్మిని వ్యాపారులు కందకట్ల వేణు, ముక్కెర భిక్షపతి, మంతెన రాజేశ్, బాలకృష్ణ, రాజన్న, అడ్వొకేట్ వైద్యుల వెంకటేశ్వర్లు సన్మానించి 25కేజీల బియ్యం అందజేశారు. ఏటూరునాగారం ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ కేక్‌కట్ చేసి మహిళా సిబ్బందిని సన్మానించారు. సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ పాల్గొన్నారు

కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో..

వెంకటాపురం(నూగూరు) : కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ లూర్థురాజు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ కొండపర్తి సీతాదేవి, సిబ్బంది హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేటలో..

గోవిందరావుపేట : బెటాలియన్‌లో వివిధ హోదాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సత్కరించారు. చల్వాయి గ్రామంలో ఉపాధి కూలీలు పనికి వెళ్లి అటవీ ప్రాంతంలో మోదుగుపూలతో ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుతూ సంబురాలు జరుపుకున్నారు. పస్రాలో 5వ జిల్లా ఉపాధ్యక్షురాలు మంచాల కవిత ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో 5వ బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ సుబ్రమణ్యం, బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు అనిల్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐలు సర్దామ్‌హుస్సేన్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో

వెంకటాపూర్ : జవహర్‌నగర్ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆదర్శ పాఠశాల నుంచి జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా అనురాధ, అరుణాదేవి, హారిక, సుల్తానలను ఎంపిక చేశారని ప్రిన్సిపాల్ కృష్ణ తెలిపారు. మండలంలోని నల్లగుంటలో 25మంది మహిళా ఉద్యోగులను వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించినట్లు జిల్లా అధ్యక్షుడు రమేశ్ తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

గండ్ర దంపతులకు స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులకు ఘన స్వాగతం

కృష్ణ కాలనీ, మార్చి 8 : జపాన్ రాజధాని టోక్యో నగరంలో జరిగిన ప్రతిష్టాత్మక మారథాన్ రన్ లో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసి శనివారం స్వదేశానికి తిరిగి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి దంపతులకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. భూపాలపల్లి పట్టణ, శాయంపేట మండల శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు మెతుకు తిరుపతిరెడ్డి, గంగుల మనోహర్‌రెడ్డి, రామ్‌శెట్టి లక్ష్మిరెడ్డి, గంట శ్యాంసుందర్‌రెడ్డి, దాసి శ్రావణ్‌కుమార్, మేకల వెంకటేశ్వర్లు, సావుళ్ల కిష్టయ్య, గొట్టేముక్కుల విష్ణువర్ధన్‌రెడ్డి, త్రిపురాల శ్రీనివాస్, మారెపల్లి నందం, ఆకుల లక్ష్మణ్, దైనంపెల్లి సుమన్, మారెపల్లి మోహన్, గాదె రాజేందర్, అరికిళ్ల ప్రసాద్, గడిపే విజయ్, దైనంపెల్లి సుమన్, పూసల యుగేంద్రచారి, భాస్కర్ కల్యాణ్, యాసిన్, జోరు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో నీటి సమస్య

ములుగురూరల్, మార్చి 8 : ములుగు మండలం జీవంతరావుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ప్రజలు నీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాలనీలోని మోటరు చెడిపోయి 10రోజులు అయిందని, జీపీ కార్యదర్శికి సమస్య వివరించినప్పటికీ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. కాలనీలో బోరు పనిచేయకపోవడంతో ప్రభుత్వ పాఠశాల నుంచినీటిని తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. ఈ విషయమై జీపీ కార్యదర్శి దామోదర్‌ను వివరణ కోరగా మోటర్ మరమ్మతుకు వచ్చిన విషయం వాస్తవమేనని తెలిపారు. గ్రామంలో మిషన్ భగీరథ నల్లాలు వేస్తున్నామని తెలిపారు. రెండు రోజుల్లో కాలనీలోని మోటర్‌కు మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. జంగాలపల్లి గ్రామం క్రాస్ రోడ్డులోని ప్రజలు గత నెల రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు గ్రామస్తులు మాట్లాడుతూ నీటి సమస్యపై జీపీ కార్యదర్శికి, స్పెషల్ అధికారికి చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో కలెక్టర్ స్పందించి నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

మహిళ అస్థిపంజరం గుర్తింపు

తాడ్వాయి, మార్చి 8 : ఆరు నెలల క్రితం అదృశ్యమైన యువతి మడవి ఇడిమి (27) అనే యువతి అస్థిపంజరాన్ని దుర్గం గుట్ట మీద శనివారం అటవీశాఖ అధికారులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందజేయడంతో పస్రా సీఐ రవీందర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. గొత్తికోయ మహిళగా అనుమానించిన పోలీసులు సమీప గూడెంలకు చెందిన వారిని పిలిపించగా వారు అస్థిపంజరంపై ఉన్న దుస్తులను గుర్తించి ఇడిమిగా గుర్తించారు. ఇందుకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జనగలంచ గొత్తికోయగుడెంకు చెందిన ఇడిమి కొన్నేళ్ల క్రితం మండలంలోని మొండ్యాలతోగుకు చెందిన యుకుడిని ప్రేమ వివాహం చేసుకుంది. కొన్ని రోజుల తర్వాత మనస్పర్థలు రావడంతో ఇడిమి తిరిగి తల్లిదండ్రులకు వద్దకు చేరుకుంది. గత ఆరు నెలల క్రితం ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ దొరకకపోవడంతో ఇంటికి తిరిగివస్తుందని కుటుంబ సభ్యులు అనుకున్నారని తెలిపారు. శనివారం ఎరగళ్ల మంటలను అదుపు చేయడంలో భాగంగా దుర్గం గుట్టపైకి వెళ్లిన అటవీశాఖ అధికారులు ఇడిమి అస్తిపంజరాన్ని గుర్తించారని తెలిపారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

చెరువులో పడి పశువుల కాపరి మృతి

గణపురం, మార్చి 8: మండలంలోని కర్కపల్లి గ్రామంలో పశువుల కాపరి తొర్రి సంపత్ (36) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే... ఉదయం పశువులను మేతకు కర్కపల్లి చెరువు పరిసర ప్రాంతాలకు తీసుకెళ్లాడు. సాయంత్రం గేదెలు మాత్రమే ఊరిలోకి వచ్చాయి. సంపత్ ఇంటికి రాకపోవడంతో గ్రామస్తులు అతని కోసం గాలించగా చెరువులో తన చేతి కర్ర తేలి కనిపించింది. దీంతో చెరువులో వెతకగా మృతదేహం లభ్యమైంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు సంపత్‌కి భార్య తొర్రి లక్ష్మి, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన సంపత్‌తోపాటు అతని భార్య లక్ష్మికి మాటలు రావని, ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు

వెంకటాపూర్/గోవిందరావుపేట, మార్చి 8 : వెంకటాపూర్ మండలంలోని గొత్తికోయగూడేల్లో, గోవిందరావుపేట మండలంలోని మొద్దులగూడెం, ప్రాజెక్టు నగర్, దేవునిగుట్ట గొత్తికోయగూడేల్లో శుక్రవారం రాత్రి తెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వెలిశాయి. ''మావోయిస్టులు వద్దు..అభివృద్ధి ముద్దు.. శాంతి యుత జీవనం మన హక్కు, అనుమానితుల సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరిద్దాం''..అనే నినాదాలతో వాల్ పోస్టర్లు వెలిశాయి. ఈ పోస్టర్లు ఎవరు వేశారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమచారం.

మళ్లీ పల్లుగలలో పులి సంచారం

మహదేవపూర్(కాళేశ్వరం), మార్చి 8 : మండల పరిధిలోని పల్లుగల అటవీక్షేత్రాల్లో శనివారం మళ్లీ పులి సంచారం కలకలం రేపింది. అటవీశాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టి పల్లుగల అడవుల్లో పులి సంచరించిన ఆనవాళ్లను గుర్తించారు. గొర్రె కాపరులు, సమీప గ్రామాల ప్రజలు అడవుల్లోకి వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. పులి జాడ కోసం అధికారులు ట్రాకింగ్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి ఆనవాళ్లను ఎవరైనా గుర్తిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని ఎఫ్ఆర్‌వో రవి తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

శానిటేషన్ నిర్వహించాలి

కృష్ణ కాలనీ, మార్చి 8 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ప్రతిరోజు శానిటేషన్ పనులు నిర్వహించాలని భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సంబంధిత శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్‌ను ఆదేశించారు. శనివారం కాలనీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ మేనేజర్ రమేశ్, ఏఈ మానస పాల్గొన్నారు.

అడవుల సంరక్షణపై క్షేత్ర పరిశీలన

కాటారం, మార్చి 8 : అడవులు, వన్యప్రాణుల సంరక్షణ, ఉచ్చుల నియంత్రణ అంశాలపై కాళేశ్వరం సీసీఎఫ్ ప్రభాకర్, భూపాలపల్లి జిల్లా అటవీ అధికారి నవీన్‌రెడ్డిల సూచనల మేరకు కాటారం మండల పరిధిలోని అడవిలో శనివారం అధికారులు క్షేత్ర పరిశీలన చేశారు. వేసవిలో వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, వాగులు, చెలిమలలో నీటి లభ్యత, వాగులు లేని చోట అడవుల్లో ట్యాంకర్ల సహాయంతో నీటి నిల్వలు ఏర్పాటు చేసే విధానాలను పరిశీలించారు. కార్యక్రమంలో కాటారం ఎఫ్ఆర్‌వో జే స్వాతి, డిప్యూటీ రేంజర్ సురేందర్ నాయక్, జే శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ చంద్రశేఖర్, బీట్ ఆఫీసర్లు సంజీవ్, మోనా కౌసర్, రాజేందర్, జయలక్ష్మి, బేస్ క్యాంపు సిబ్బంది రాజు, అంకుస్, అంజి పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

రేగొండ, మార్చి 8 : భక్తులు పిలిస్తే పలికే దేవుడిగా సేవలు అందుకుంటున్న మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటి (ఆదివారం)నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఈవో మహేశ్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఈ నెల 9న ప్రారంభమై 16తో ముగుస్తాయన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

DUPLEX HOUSE FOR SALE

★G+2 New Constructed Duplex House For Sale at Prime Location. Near Hanuman Junction Wgl. Ready to Occupy (Ground Two Car Parking + Single Bed Room, 1&2nd Duplex + Pent House. Cont: 8985694099.
NTW-6564

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

పాస్‌పోర్టు పోయినది
★నేను, Sathwika Kodam, D/o Kodam Krishna, R/o H.No. 16-5-110, Perukawada, Warangal City & Dist-506002. నేను తేది. 02-03-2025 రోజున మం॥ 2 గంటల తరువాత అదాలత్, హన్మకొండ నుండి సుబేదారికి ఆటోలో వెళ్ళే దారిలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. Y3437537 గలది పోయినది. సెల్: 8008079456.
NTW-000

శ్రీ లక్ష్మీప్రసన్న రియల్ ఎస్టేట్స్
★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-000

పేరు మార్పు
నా పేరు లకావత్ శోభ, భర్త: లకావత్ సైదా, (ఆర్మీ నెం. 2615686N), ఇ.నెం. 6-53, KRK తండా, గుండెపురి గ్రామం, తిరుమలగిరి మండలం, సూర్యపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నా పేరు ఇంతకు ముందు భూక్యా శోభ అని ఉన్నది. ఈ పేరును లకావత్ శోభ గా మార్చబడినది. అన్ని రికార్డుల కొరకు.

CHANGE OF NAME & ADDRESS
I, SWARUPA MUNUKUNTLA D/O JAGANNADHAM, Nandanam Vill, Inavole Mdl, Hanumakonda, T.G. India. My name and Address Changed from VEMULA JYOTHI W/O VEMULA RAJU Residential Address from H.No. 2-27/1, Thirmalapalle, Rayaparthy Mandal Warangal District to SWARUPA MUNUKUNTLA D/O JAGANNADHAM, Nandanam Vill, Inavole Mdl, Hanumakonda, T.G. India.

WANTED
jobs Apply Now!
★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

★AVR ఇన్‌స్టెంట్ గులాబ్ జామున్ మిక్స్ మరియు సేమియా పాయసం మిక్స్ (2+1) డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ & పు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 9618154354.
NT-329867

కమర్షియల్ స్పేస్‌లు అమ్మకం
★హనుమకొండలో కిరాయిలు వచ్చు 1650, 2500, 6000 Sft. కమర్షియల్ స్పేస్‌లు తక్కువకు అమ్మకానికి కలవు. వెంటనే సంప్ర: సెల్: 9348199922.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రామప్పలో వివిధ దేశాల జర్నలిస్టుల బృందం

రామప్పలో విదేశీయుల సందడి

వెంకటాపూర్, మార్చి 8 : మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శ్రీలంక, టాంజానియా, నేపాల్, గయానా, సురేనమ్ జర్నలిస్టులు, అమెరికాకు చెందిన ఓనీల్, ఎరిన్‌లు వేర్వేరుగా సందర్శించారు. ఆయా దేశాలకు చెందిన 28మంది జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో మార్చి 3వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మీడియా మేనేజ్‌మెంట్‌లో శిక్షణ పొందుతున్నారు. శిక్షణలో భాగంగా ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని సందర్శించగా వారికి ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత, చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ వివరించారు. అమెరికన్స్‌కు అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట ఎంసీహెచ్ఆర్డీ అధికారులు శ్రీనివాస్, సతీశ్, రవి, స్థానిక ఎస్సై సతీశ్, ఆర్ఐ విజేందర్, వివిధ శాఖల సిబ్బంది ఉన్నారు.

మత్స్యకారుల ఆందోళన

గణపురం, మార్చి 8 : గణపసముద్రం పాలకవర్గం కాంట్రాక్టర్‌కు తొత్తులుగా మారి, గణప సముద్రం సరస్సు సంపదను కాంట్రాక్టర్‌కు వారి స్వలాభం కోసం ధారాదత్తం చేయాలని చూస్తున్నారని గణపురం మండల మత్స్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. గణప సముద్రం పాలకవర్గం, కాంట్రాక్టర్ మొండివైఖరికి నిరసనగా మత్స్యకారులు శనివారం సాయంత్రం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ పాలకవర్గం, కాంట్రాక్టర్లు ఒకటై తమను శ్రమ దోపిడీ చేయాలని చూస్తున్నారన్నారు. ప్రస్తుతం చేప పిల్లలు ఎదగలేదని, గతంలో ఉన్న చేపలను వారు తరలించుకుపోయే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తమ కుటుంబాలకు తీరని అన్యాయం జరుగనుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

ఆదివాసీ మహిళా సాధికారతకు కృషి చేయాలి

ఏటూరునాగారం, మార్చి 8 : ఆదివాసీ మహిళా సాధికారతకు కృషి చేయాలని మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ కాంత పిలుపునిచ్చారు. ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో కొమురంభీం విగ్రహానికి పూల మాల సమర్పించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వీరవనితల గురించి మాట్లాడారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మైపతి వీణారాణి, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పొదెం కృష్ణ ప్రసాద్, యాసం రాజు, కబ్బాక శ్రావణ్ కుమార్, ముర్రం శంకరమ్మ, తల్లాడి రాజకుమారి, కల్తీ నాగజ్యోతి,కొర్స లక్ష్మీ, కారం స్రవంతి, చింత కృష్ణ, వట్టం కన్నయ్య, ఇరుప సుగుణ, ప్రమీల, జీసీడీవో సుగుణ, ఎస్‌వో శ్యామలత, తదితరులు పాల్గొన్నారు.

100 ఫీట్ల రోడ్డు కుదింపునకు కుట్ర ?

- రోడ్డు వెడల్పును తగ్గించడానికి భారీగా డబ్బులు వసూలు
- బిల్డింగ్ యజమానులే ప్రధాన సూత్రధారులు..?

మండల కేంద్రంలో ఇరుకుగా ఉన్న ప్రధాన రహదారి

గణపురం, మార్చి 8 : గణపురం ప్రధాన రహదారికి 100 ఫీట్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ పనులకు గత డిసెంబర్ 6న రూ.18 కోట్ల నిధుల మంజూరుతో శంకుస్థాపన చేశారు. గత బుధవారం ఆర్‌అండ్‌బీ, జీపీ అధికారులు ప్రధాన రహదారి వెంట 100ఫీట్ల రోడ్డు విస్తరణ పనులకు మార్కింగ్ చేశారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే కొందరు బిల్డింగ్ యజమానులు తమ భవనాలు పోకుండా కాపాడుకునేందుకు కుట్రలు పన్నుతున్నట్లు తెలిసింది. 100ఫీట్ల రోడ్డును కుదించేందుకు అధికారులు, రాజకీయ నాయకులను మచ్చిక చేసుకునే పనిలో ఉన్నట్లు సమాచారం. 5నుంచి 10ఫీట్ల మేరకు రోడ్డు వెడల్పును తగ్గించాలని, ఇందుకు వారికి భా రీగా ముడుపులు చెల్లించేందుకు రోడ్డు వెంట ఉన్న బిల్డింగ్ యజమానులు డబ్బుల వసూలుకు కుట్రలు పన్నుతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. మార్కింగ్ చేసిన రెండు, మూడు రోజుల్లోనే మండల కేంద్రంలో పరిస్థితులు మారిపోతున్నాయని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారిపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం 100ఫీట్ల రోడ్డుగా విస్తరణ జరుగుతుందన్న ఆశ పడుతున్న క్రమంలో గ్రామ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోమంటున్నారు. 100ఫీట్ల రోడ్డుతోపాటు సెంట్రల్ లైటింగ్ పనులు సజావుగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

రాజీ మార్గమే రాచమార్గం

జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు

భూపాలపల్లి రూరల్/ములుగురూరల్, మార్చి 8 : ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలని భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పీ నారాయణబాబు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్ అన్నారు. శనివారం రెండు జిల్లాల్లోని కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజీ మార్గం వల్ల విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని తెలిపారు. ములుగులో 967 పెండింగ్ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. భూపాలపల్లిలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జీ అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే సురేశ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఎన్ విషువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, బెంచ్ మెంబర్లు లతీఫ్, ఎస్ నాగరాజు, జీ రాజేందర్, ఎం సంధ్య, డిప్యూటీ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కే అక్షయ, జీ ప్రియాంక, న్యాయవాదులు ఆనందరావు, సుధారాణి, కే కవిత, వసంత, ములుగులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సౌఖ్య, డీఎస్పీ రవీందర్, న్యాయవాదులు వినయ్‌కుమార్, సునీల్‌కుమార్, నర్సిరెడ్డి, మహేందర్, కొండి రవీందర్, సుధాకర్, స్వామిదాస్, రాజ్‌కుమార్, మానస, పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది, బ్యాంకు మేనేజర్లు, క్షకిదారులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మొగుళ్లపల్లి, మార్చి 8 : మహిళల సంక్షేమానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రూ.9.03 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, బంగ్లాపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బంగ్లాపల్లి మండలంలోని ఎనిమిది గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో వందశాతం పన్నులు వసూలు చేసినందుకు ఎమ్మెల్యే వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమమలో తహసీల్దార్ సునీత, ఎంపీడీవో హుస్సేన్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ రఫీ, పీఏసీఎస్ చైర్మన్ నర్సింగరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నయ్

- మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్
- చలివాగు పరీవాహక ప్రాంతంలో ఎండిన పంటల పరిశీలన


ఎండిన పంటలను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిట్యాల, మార్చి 8 : ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పంటలకు నీరు అందించకపోవడంతోనే ఎండుతున్నాయని మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అల్లం రవీందర్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి వారు చలివాగు పరీవాహక గ్రామాలైన జూకల్, తిరుమలాపూర్, చిట్యాల, రంగాపూర్, మేదరమట్ల గ్రామాల్లో ఎండుతున్న పంట పొలాలను సందర్శించి రైతు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలివాగులో నీటి ఎద్దడి ఏర్పడిన కారణంగా మరో వారం రోజుల్లో పరీవాహక ప్రాంతం ఎడారిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల శ్రేయస్సు కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో చలివాగుపై చెక్ డ్యాం నిర్మిస్తే ప్రస్తుత ఎమ్మెల్యే అనుచరులతో చెక్ డ్యాం కూలగొట్టడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఎండిపోయిన పంట పొలాల రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రంలో మరో రైతు పోరాటానికి సిద్ధం కావాల్సి ఉంటుందని బీఆర్ ఎస్ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేశ్, పార్టీ మండల ప్రధానకార్యదర్శి ఎరుకొండ రాజేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొడారి రవి, మాజీ సర్పంచ్‌లు పుట్టపాక మహేందర్, బైరం భద్రయ్య, మాజీ ఎంపీటీసీలు జంబుల తిరుపతి, చంద్రమొగిలి, మాజీ మార్కెట్ డైరెక్టర్ దామెర రాజు, నాయకులు పాండ్రాల వీరస్వామి, చేరి రవీందర్, చాడ ఆనంద్‌రెడ్డి, మర్రి నరేశ్, భాస్కర్, సంపత్‌రావు, రైతులు పాల్గొన్నారు.